హర హర శంకర ఓం జయ జయ శంకర

     

శ్రీ-వేదవ్యాసాయ నమః

# శ్రీమద్-ఆద్య-శంకర-భగవత్పాద-పరంపరాగత-మూలామ్నాయ-సర్వజ్ఞ-పీఠమ్

# శ్రీ-కాంచీ-కామకోటి-పీఠమ్

# జగద్గురు-శ్రీ-శంకరాచార్య-స్వామి-శ్రీమఠ-సంస్థానమ్



౫౧౨౮ పరాభవః / శాంకర-సంవత్సరః ౨౫౩౫

29.07.2026 - 26.09.2026, **చాతుర్మాస్య-స్థలమ్** - ఓరిక్కై, కాంచీపురమ్

## ॥చాతుర్మాస్య-విశేషాః॥

### ॥చాతుర్మాస్య-సంకల్పః॥

Yatis when taking the Chāturmāsya sankalpa during Vyasa Puja, say this shloka that they intend to stay in the same place until the completion of Chāturmāsya vrata-

ప్రాయేణ ప్రావృషి ప్రాణిసంకులం వర్త్మ దృశ్యతే।
అతస్తేషామహింసార్థం పక్షా వై శ్రుతిచోదనాత్।
స్థాస్యామశ్చతురో మాసాన్ అత్రైవాసతి బాధకే॥

వేద-ధర్మ-శాస్త్ర-పరిపాలన-సభా

9884655618 8072613857 vdspsabha@gmail.com vdspsabha.org

The reply that is to be given by the grhasthas present there–

నివసంతు సుఖేనాత్ర గమిష్యామః కృతార్థతామ్।
యథాశక్తి చ శుశ్రూషాం కరిష్యామో వయం ముదా॥

"May you please stay here comfortably. We are blessed due to this. We shall happily do the necessary service to you."

The greatness of doing service for a sannyasi to observe Chaturmasyam–

చాతుర్మాస్యం యతీనాం తు యః కారయతి ధర్మవిత్।
స యాత్యైహికమైశ్వర్యమ్ ఆముష్మిక–సుఖం మహత్॥

That knower of dharma who helps a sanyasi conducts (assists in) the Chātur-māsya vrata, he will attain fortune in this world and happiness in the world beyond.

భిక్షాం సత్కృత్య యో దద్యాత్ విష్ణురూపాయ భిక్షవే।
కృత్స్నం వా పృథివీం దద్యాత్ తేన తుల్యం న తత్ఫలమ్॥

**Meaning** – He who renders services to a sanyasi who is the form of Vishnu, and offers bhiksha, he gets punya that exceeds the dana of the entire earth.

యతిహస్తే జలం దద్యాత్ భిక్షాం దద్యాత్ పునర్జలమ్।
తద్భైక్షం మేరుణా తుల్యం తజ్జలం సాగరోపమమ్॥

**Meaning** – The offering of an uddharini of water on the leaf of a sanyasi, before food is a bhiksha that is comparable to the Meru Parvata. The offering of water in the hands after food, is equivalent in (magnitude) to an ocean.

❀❀❀


9884655618 8072613857 vdspsabha@gmail.com vdspsabha.org

# భిక్షావందనముయొక్క ముఖ్యత్వం

మానవ జన్మకు అసలైన ప్రయోజనము ధర్మాన్ని పాటించి అందువలన లోకాయత ప్రయోజనాలైన అర్థం మరియు కామములను అనుభవించి అంత్యమున వాటిని దాటి శాశ్వతమైన పరమానందాన్ని పొందుటయే. కాని అజ్ఞానముతో బంధించబడిన మానవ జీవులైన మనకు వీటిని ఆచరించుటకు సరైన మార్గము కనబడుటలేదు.అందువలన మనకు మార్గదర్శకుడగా గురువు కావలసి ఉంటుంది. తనకు ఏ ఒక ప్రయోజనాన్ని ఎదురుచూడని వారికి మనం ఏమీ ప్రత్యుపకారం చేయకలుగుతాం?

గురువులుకో భగవంతునికో (నిజానికి ఇద్దరు ఒక్కటే) మనం చేయునది ఏమీ లేదు అనవచ్చు. కానీ ——

పత్రం పుష్పం ఫలం తోయం యో మే భక్త్యా ప్రయచ్ఛతి|
తదహం భక్త్యుపహృతమ్ అశ్నామి ప్రయతాత్మనః||

అని భగవంతుడు గీతలో చెప్పిన విధముగా భక్తితో ఒక చిన్న ఆకో పువ్వో పండో నీళ్ళో వీటిని సమర్పిస్తే బిడ్డలు ఇచ్చేదాన్ని చూసి తల్లిదండ్రులు సంతోషించడం లాగా గురువు సంతోషిస్తారు. దీన్నే "దేవతలు భుజించడమో త్రాగడమో చేయుట లేదు (సమర్పింపబడిన) దీన్నే అమృతము గా భావించి సంతోషిస్తారు" అని ఛాందోగ్య ఉపనిషత్తు చెబుతోంది.

ఇంకా బ్రహ్మచారులు, యతులు వీళ్ళను పోషించేది గృహస్థుల ముఖ్య కర్తవ్యం.అందువలన గృహస్థుడే వీళ్ళకు ఆశ్రయం అని మనుస్మృతులో చెప్పబడినది. అందులోను యతులు పంచప్రాణాలు అగ్నిహోత్రుల పంచాగ్నులకు సమానముగా చెబుతోంది బోధాయనస్మృతి. గృహస్థులందురు చేయవలసిన అగ్ని హోత్రాన్ని ఈ కాలములో చేయడం చాలా కష్టముగా ఉన్న ఈ పరిస్థితుల్లో ఒక యతికి భిక్షా సమర్పణం చేయడం అగ్నిహోత్ర సమానముగా ఈ స్మృతి చూపిస్తున్నది.

పరిశుద్ధమైన చిత్తము కలిగిన వాళ్ళు మనస్సులో ఒకరిని తలంచి "ఇతనికి మంచి కలుగు గాక" అనే తలంపు ఏర్పడినప్పుడు అది సత్యమగును కావున శ్రేయస్సును కోరేవారు అలాంటి జ్ఞానులను పూజించ వలెను అని ముండకోపనిషత్తు చెబుతోంది. తన భాగ్యవశాత్తు ఒక యతికి భిక్షాం చేయించే అవకాశం ఉండి కూడా దానిని చేయనిచో ఇతర హోమ దానములు అన్నియు కూడా వృధా అని అత్రి స్మృతి చెబుతోంది.

వీటన్నింటినీలో యతులకు భిక్ష చేయించడానికి ముఖ్యత్వం కనిపిస్తున్నది.

అందులోను జగద్గురు పీఠం ఆది ఆచార్యులు మన క్షేమాన్ని మాత్రమే ఉద్దేశించి ఏర్పరచబడినది. "ఆత్మజ్ఞానం పొందుటకై భూమిని కూడా త్యాగం చేయవచ్చును" అనే వాక్యము ఉంది కావున తనకు మాత్రం మోక్షము కావాలి అని అనుకుంటే మన గురువు ఏకాంత సన్యాసిగా ఉండి ఉండవచ్చు.అలా కాకుండా పూజ, మఠం,స్థాపనం వీటిని ఏర్పరచడానికి ఒకే కారణం మనందరికి దారి చూపడానికే కదా!

అలాంటి మఠం చక్కగా నడవడానికి మన సహాయం ఆవశ్యకం. నిజానికి మఠం అనేది గురువు మార్గదర్శకత్వములో ప్రవర్తించే మన శిష్యులందరిని కలిపినదే కదా! కావున మఠం అనే స్థానాన్ని నడుపుటలో మనం కూడా పాల్గొని గురువుల మార్గదర్శనం మేరు ధర్మ సంరక్షణలో పాల్గొని గురుదేవులకు కృతజ్ఞతలు తెలిపే ఒక గొప్ప సంప్రదాయమే భిక్షా వందనము. గురుదేవులకు భిక్షను సమర్పించి వందనము చేసి అతని ఆజ్ఞను ఆచరించడమే భిక్షా వందనము.

మనం ఇళ్ళల్లో శుభకార్యాలు నడిచినప్పుడు చంద్రమౌళీశ్వర సంభావన అని శ్రీ మఠానికి ద్రవ్య సమర్పణ ( డబ్బులు గానో ద్రవ్యము గానో)చేసే అలవాటు ఉన్నది. ప్రయాణం వసతులు తక్కువగా ఉన్న కాలములో ఇంటి పురోహితుల ద్వారా సమర్పణ చేయు విధానము కూడా ఉండియున్నది. ఈ కాలములో నేరుగా వెళ్ళి దర్శించి గురువుల కటాక్షము పొందవచ్చును కదా!

కావున భిక్షావందనం అనే ఈ సంప్రదాయాన్ని పాటించి మనమందరూ శ్రేయస్సును పొందుతాం!

❁

# చాతుర్మాస్యం

(శ్రీ అనంతానందేంద్ర సరస్వతి స్వామి వారు)

చాతుర్మాస్యం అనే పదానికి నాలుగు నెలలు అని అర్థము. చాతుర్మాస్య వ్రతము నాలుగు నెలలు అనుష్ఠించవలసిన ఒకానొక వ్రతము. ఇది ఆషాఢమాస శుక్లపక్ష ఏకాదశి రోజున ప్రారంభించి కార్తీక శుక్ల ద్వాదశి రోజున పూర్తియగును. సన్యాసుల సంబంధించిన వరకు ఆషాఢమాస పౌర్ణమి రోజు ప్రారంభమగును. ఈ చాతుర్మాస్య వ్రతము గృహస్థులు, సన్యాసులు అందరు పాటించవలసిన ముఖ్యమైన వ్రతమగును.

హేమాద్రి అను ధర్మశాస్త్ర గ్రంథములోను భవిష్యపురాణములోను ఈ నాలుగు నెలలు భగవంతుడు యోగనిద్రలో ఉండే కాలముగా చెప్పబడినది. ఈ నాలుగు నెలలు పూర్తిలో భగవంతుడు మేలుకొంటాడు. అందున ఈ వ్రతము ప్రారంభించే ఏకాదశిని శయన ఏకాదశి అనియు పూర్తియగు ద్వాదశిని ప్రబోధ ద్వాదశి పిలవబడుచున్నది.

కార్తీక నెలలో వచ్చే ఈ ద్వాదశి రోజున ప్రబోధోత్సవం జరుపుకోవలను. ఈ చాతుర్మాస్య మొదటి నెలలో కాయకూరలను రెండవ నెలలో పెరుగును మూడవ నెలలో క్షీరమును నాలుగవ నెలలో ద్విదళములు (రెండు భాగములు)కలిగిన పప్పుదినుసులను వదలి పెట్టవలను. ఇది అందరికి వర్తించే విధి. దీనిని తప్ప ప్రత్యేక ఫలమును కోరు వారు ప్రత్యేకముగా కొన్ని వస్తువులను విడువ వలనని విధించియున్నారు.

సన్యాసులకు చాతుర్మాస్యము మిక్కిలి ముఖ్యమైన కాలమగును. ఆ సమయమున వాళ్ళు ఎలా నడుచుకో వలను అనుటకు విశేష విధులు చెప్పబడియున్నవి. సన్యాసులు నడుచుకోవలసిన విధులను గురించి చెప్పే నారద పరివ్రాజకోపనిషత్ లో వాళ్ళు ఒకే చోట నివసించక ఎల్లప్పుడూ సంచారము చేయుచు ఉండవలెను అని చెప్పబడుచున్నది. అటుల లేనిచో వాళ్ళు ఒకే చోట బహుకాలముయున్నచో అక్కడ ఉండే జనుల లౌకిక వ్యవహారములలో సంబంధపడేలాగా అగును.

ఆశ్వలాయనుడు——

ఏకారాత్రం వసేద్గ్రామే నగరే పంచరాత్రకం|
వర్షాస్వేకత్ర తిష్ఠేత స్థానే పుణ్యజలావృతే||

అంటే గ్రామములో ఒక రాత్రి మాత్రమే వసించాలి. నగరమైనచో ఐదు రాత్రులు ఉండొచ్చు. వర్షాకాలంలో మంచి పుణ్యతీర్థములు ఉండే ఒకే చోట నివసించాలని చెప్పబడినది.

సన్యాసులు ఊరి ఊరికి సంచారం చేసే సమయంలో వాళ్ళకి బ్రహ్మవిచారము చేయుటకో నిర్విరామంగా ధ్యానం చేయుటకో అవకాశముండదు. కాని వర్షాకాలంలో ఒకే

చోట నాలుగు నెలలు నివసించ వలసియున్నది. దీనికి చాతుర్మాస్యమని పేరు.

వర్షాకాలములో వాళ్ళు బైట సంచరిస్తూ ఉంటే ఆ కాలములో నేలమీద జన్మించి తిరుగుతూ ఉండే అనేక పురుగు కీటకాదులకు ఏమైన ఇబ్బంది కలగవచ్చు. సన్యాసులు ఆశ్రమస్వీకార సమయమున ఏ ప్రాణికి ఏవిధమైన హాని చేయనని అభయవ్రతము చేసుకుంటారు కనుక ఒక చిన్న జంతువుకైన హాని చేయరాదు. కనుక వాళ్ళు ఓకే చోట బస చేయవలెను.

ఆ చోట ఉన్నవాళ్ళని చూసి

ప్రాయేణ ప్రావృషి ప్రాణిసంకులం వర్త్మ దృశ్యతే|
అతస్తేషామహింసార్థం పక్షా వై శ్రుతిచోదనాత్|
స్థాస్యామశ్చతురో మాసాన్ అత్రైవాసతి బాధకే||౧||

ఈ వర్షాకాలములో అనేకముగా దారినంతటా జంతువులు సంచరించచున్నవి.

వాటికి హింస లేకుండా ఉండుటకై శృతి చెప్పిన రీతిలో మీకు ఏ విధమైన ఇబ్బంది లేని పక్షమున ఈచోట నాలుగు నెలలు వసించాలని తలంచుచన్నాను. అని అడుగవలెను. పక్షా వై మాసాః అనే శృతిని అనుసరించి ఇప్పుడు నాలుగు నెలలు నాలుగు పక్షాలుగా అనుసరింపబడుచున్నది.

ఈ నాలుగు నెలలు సన్యాసులు ఇతర సన్యసులతో గాని వీలైతే వాళ్ళ వాళ్ళ గురు మొదలగు వాళ్ళతో గాని చేరి ఒకే చోట ఉండి గురువులతోను ఇతర సన్యాసులుతోను బ్రహ్మవిచారము చేసి తమ సందేహములను నివృత్తి చేసుకొనవచ్చును. ఇతర కాలంలో వాళ్ళు ఒంటరిగా మాత్రమే సంచారం చేయవలెను.

నిరూపితో బాలక ఏవ యోగినాం
శుశ్రూషణే ప్రావృషి నిర్వివిక్షతాం|
ఉచ్ఛిష్టలేపాననుమోదితో ద్విజైః
సకృత్స్మ భుంజే తదపాస్తకిల్బిషః||

జ్ఞానం గుహ్యతమం యత్తత్సాక్షాత్ భగవతోదితం|
అన్వవోచన్ గమిష్యంతః కృపయా దీనవత్సలాః||

ఈ సందర్భములో శ్రీమద్భాగవతములో మొదటి స్కందం ఐదవ అధ్యాయములో నారదుడు వ్యాసులకు తనుగురించి చెప్పే వివరాలు గమనించదగినవి.

ఎట్లనగా నారదుడు తాను తన పూర్వజన్మలో వర్షాకాలములో చాతుర్మాస్యమునకై ఒకేచోట నివసించియున్న కొన్ని సన్యాసులకు శుశ్రూష చేసినట్లు గాను వాళ్ళు తాము భుజించిన శేషమును నారదుని భుజింప అనుమతించనట్టుగాను దానివలన తన పాపములు

నశించినట్టుగాను నాలుగు నెలలు తరువాత వాళ్ళు ఆ చోటు వదలి వెళ్ళే వేళలో వాళ్ళు నారదునికి బ్రహ్మవిద్యను ఉపదేశించారని చెప్పుచున్నారు.

ఈ రీతిగా చాతుర్మాస్యకాలమున విచారములను ప్రారంభించటకు ముందుగా సన్యాసులు వ్యాసపూజ అని ఒకటి చేయుదురు. ఆషాఢమాస పౌర్ణమికి గురుపౌర్ణమి అనీకూడ పేరు గలదు. ఆ రోజున అద్వైత సంప్రదాయాన్ని అనుసరించే సన్యాసులందరు ఒక విశేష పూజ చేయుచున్నారు. వ్యాసపూజ అని దానిని చెప్పినా అది వ్యాసురకు మాత్రమే కాకుండా అన్ని బ్రహ్మవిద్య ఆచార్యులకు చేయబడే పూజయగును.

శ్రావణమాస పౌర్ణమి రోజున ద్విజులెల్లరు మళ్ళీ వేదారంభం చేయుటకై (పుష్య పౌర్ణమికి వాళ్ళు వేదాధ్యయనం నిలిపి వేయవలెను)ఉపాకర్మ చేయుచున్నారు. అందున వాళ్ళ వాళ్ళ వేదద్రష్టులైన ఋషులకు పూజలు చేయుచున్నారు. పిదప వేదారంభం చేయుచున్నారు. అటులనే చాతుర్మాస్యములో బ్రహ్మ విచారం చేయుటకు ముందుగా సన్యాసులు బ్రహ్మవిద్యాచార్యులకు పూజలు చేయుచున్నారు.

ఈ బ్రహ్మవిద్యాచార్య పూజలో ఐదైదుగురుగా ఆరు పంచకములకు పూజలు చేయబడుచున్నవి.

(1) **కృష్ణ పంచకము** – మధ్యలో కృష్ణ భగవానుడు మరియు వాసుదేవ, సంకర్షణ, ప్రద్యుమ్న, అనిరుద్ధులు వీళ్ళు కృష్ణుడికి తూర్పు దక్షిణ పశ్చిమ ఉత్తరపు దిక్కులలోను

(2) **సనకాది పంచకము** – మధ్యలో సనకుడు నాలుగు దిక్కులలో సనందన, సనత్సుజాత, సనాతన, సనత్కుమారు వీళ్ళు నలుగురు.

(3) **వ్యాస పంచకము** – మధ్యలో వ్యాసుడు నాలుగు దిక్కులలో సుమంతు, జైమిని, వైశంపాయన, పైల వీళ్ళు.

(4) **శంకరాచార్య పంచకము** – మధ్యలో శంకరాచార్యులు నాలుగు దిక్కులలో పద్మపాదాచార్య, హస్తామలకాచార్య, తోటకాచార్య, సురేశ్వరాచార్య వీళ్ళు

(5) **ద్రవిడ పంచకము** – మధ్యలో ద్రవిడాచార్య నాలుగు దిక్కులలో గౌడపాదాచార్య, గోవిందభగవత్పాదాచార్య, సంక్షేపశారీరకాచార్య, వివరణాచార్య వీళ్ళు

(6) **గురు పంచకము** – మధ్యలో గురువు నాలుగు దిక్కులలో పరమగురు, పరమేష్ఠిగురు, పరాపరగురు ఇతర బ్రహ్మవిద్యాచార్యలు వీళ్ళతోకూడ శుక, నారద, దిక్పాలక, బ్రహ్మ, ఆదిశేష మొదలగు వారికి కూడ పూజులు చేయుదురు.

అచార్యులయొక్క భాష్యగ్రంథములను పఠించుటకు ముందు శరీరాన్ని కప్పుకొని శాంతి మంత్రములు చెప్పే ఆచారం ప్రాచీననముగా ఉన్నది. ఈ శాంతి మంత్రములు అనేక ఉపనిషత్తులలోనుండి శేఖరించబడినవి. ఒక్కొక్కటి శాంతిః శాంతిః శాంతిః అని

ముగియును. ఈ శాంతి మంత్రములు చెప్పిన తర్వాత ఆచార్యుల చేత రచించబడిన దక్షిణామూర్తి అష్టకాన్ని చెప్పి దక్షిణామూర్తికి నమస్కరించి భగవాన్ నారాయణుడు మొదలుకొని తన గురువు వరకు ఉన్న గురుపరంపరకు వందనము చేసి పిదప పఠించుట సంప్రదాయం. పాఠము పూర్తి అయిన తరువాత వీటన్నింటినీ మళ్ళీ చేయుదురు.

ఈ చాతుర్మాస్యం జైనులు కూడా అనుష్ఠించుచున్నారు. .వాళ్ళకి ఆషాఢ శుద్ధ చతుర్దశి రోజున ప్రారంభమగును. కార్తీక పౌర్ణమికి ముగియును. ఆ నాలుగు నెలలు జైన సాధువులు వాళ్ళ సరిహద్దు దాటరు. వాళ్ళకు ముఖ్యదినములు భాద్రపద ద్వాదశి, వినాయక చతుర్థి. ఈ రెండు రోజులలో వాళ్ళు ఆలయానికి వెళ్ళుట ఉపవాసం, మంచి ఉపన్యాసాలు వినుట మొదలైన మంచి పనులు చేయుదురు.

పేదవాళ్ళకు విశేషముగా ధర్మమును చేయుదురు. వాళ్ళ ఉపవాసం పగలు 12 గంటలకు ప్రారంభమగును. రోజు పూర్తిగా ఉంటుంది. పగటిపూట కాచిన వేడినీళ్లు త్రాగుదురు. రాత్రిపూట అదికూడా త్రాగరు. వర్షాకాలంలో చిన్ని జంతువులు సంచారం ఉంటుంది కావున వాటికి హింస చేయరాదని వాళ్ళు కూడా ఒకే చోట బస చేసేది.

అశోకుని స్తంభమున ఐదవ స్తంభశాసనము రెండవ పారాలో చాతుర్మాస్యము గురించి చెప్పబడినది. నాలుగవ పారా చాతుర్మాస్యపక్షములలో గుర్రములు , ఎద్దులు వీటికి వాపు వేయరాదు. ఈ శాసనములలో ఉండీ చాతుర్మాస్య కాలములో సన్యాసులు నివసించుటకై వాసస్థానముగా కొన్ని గుహలు ఏర్పరిచి యున్నది తెలవస్తున్నది. వాటిని ఎలా నిర్వహించాలని కూడా చెప్పియున్నారు.

గృహస్థులు, సన్యాసులు అందరూ ఈ చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించి భగవదనుగ్రహము పొంది లోకములో శాంతిని పంచుదురుగాక.

❀❀❀

**Translators:** Brahmashri Thanjavur Venkatesan (Telugu), Shri P R Kannan (English).

# ॥వ్యాస-పూజా-చక్రమ్॥

Arrangement of puja observed by Yatis. Only for knowledge for others.

